## క్లుప్తంగా

### సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకాలు



సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మాడుగుల రూరల్: కేజేపురం జంక్షన్‌లో కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మంగళవారం అభిషేకాలు నిర్వహించారు. ఈ నెల 18 న సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాపేట రామకొండలరావు తెలిపారు.

### సస్యరక్షణపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

రావికమతం: మత్స్యవానిపాలెం గ్రామానికి చెందిన పలువురు రైతులకు తెగుళ్ల నివారణ చర్యలు, సస్యరక్షణపై కింజరపు ఎర్రంనాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు మంగళవారం అవగాహన కల్పించారు. ఆ గ్రామ భూములు ఏఏ పంటలకు అనుకూలం, పంటల్లో వచ్చే తెగుళ్ల నివారణ చర్యలు, సస్యరక్షణ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చంద్రికగౌతమి, మేరీ, అపరంజిత, మయూరి, నవ్యశ్రీ, రైతులు పాల్గొన్నారు.

### భూహక్కుల చట్టాన్ని రద్దు చేయాలి

చోడవరం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఏపీ భూహక్కుల చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు కోరారు. స్థానిక కోర్టుల సముదాయం సమీపంలో చోడవరం బార్ అసోసియేషన్ కార్యదర్శి గొర్లె కృష్ణవేణి ఆధ్వర్యంలో మంగళవారం వారు నిరసన వ్యక్తం చేశారు. రెవెన్యూ రికార్డుల్లో దొర్లే తప్పులను సరిచేసుకోడానికి కోర్టులను ఆశ్రయించడానికి బదులు రెవెన్యూ అధికారులకే అప్పీలు చేసుకోవాలని చట్టంలో పేర్కొనడం వల్ల వారికి న్యాయం పొందే అవకాశం ఉండదన్నారు. సీనియర్ న్యాయవాదులు చెల్లూరి కృష్ణమూర్తి, అల్లు గిరిధర్, పోతల ప్రకాశరావు, గూనూరు లక్ష్మీనారాయణ, కొల్లి శ్రీను, బి.రాజు పాల్గొన్నారు.

### 'ప్రభుత్వ లోపాలపై నిలదీస్తాం'

చోడవరం రూరల్: ప్రభుత్వ పాలన ప్రజలకు అనుకూలంగా సాగాలని, లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. మంగళవారం చోడవరం జనసేన పార్టీ ఇన్‌చార్జి పి.వి.ఎస్.ఎన్. రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టీడీపీతో కలిసి ప్రభుత్వ లోపాలపై పోరాడతామన్నారు. టీడీపీ నాయకులు కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, బత్తుల తాతయ్యబాబు మాట్లాడారు.

### ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా

నర్సీపట్నం: అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఉద్యోగులు భోజన విరామ సమయంలో డిపో గేటు వద్ద ధర్నా నిర్వహించారు. డిపో కార్యదర్శి జి.ఎస్.నారాయణ తదితరులు మాట్లాడుతూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.


### ఓటు వేయడంపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న ప్రత్యేకాధికారి నాగలక్ష్మి

మాడుగుల రూరల్: ఈవీఎంల ద్వారా ఏ విధంగా ఓటు వేయాలనే అంశంపై అందరూ అవగాహన కలిగిఉండాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె.నాగలక్ష్మి తెలిపారు. తాటిపర్తి, కాశీపురం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి రోజు ఒక సచివాలయం పరిధిలో 160 మంది ఓటర్లకు మాక్ పోలింగ్ ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. తహసీల్దారు పి.వి.రత్నం, ఎన్నికల సీనియర్ సహాయకులు పూర్ణయ్య, డీటీ సత్యనారాయణ, ఆర్‌వోఆర్ ఆర్‌ఐ అప్పారావు, సర్పంచ్ అల్లంగి వెంకట గౌరీదేవి పాల్గొన్నారు.





రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డికి వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని అందజేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

# బస్సు యాత్ర సక్సెస్
# శ్రేణుల్లో ఫుల్ జోష్

- గ్రామాల నుంచి భారీగా తరలి వచ్చిన శ్రేణులు
- బైక్‌యాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్న యువకులు



రోలుగుంటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేస్తున్న వైవీ సుబ్బారెడ్డి, ధర్మశ్రీ, నాగిరెడ్డి

చోడవరం నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించిన బస్సుయాత్ర సూపర్ సక్సెస్ అయింది. దీంతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగుతోంది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి యాత్రలో పాల్గొన్నారు. మంత్రులు, పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు, ఇతర ప్రజాప్రతినిధుల ప్రసంగాలు కార్యకర్తల్లో జోష్ నింపాయి. బస్సు యాత్రకు ప్రజలు, అభిమానులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. వడ్డాదిలో జరిగి బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా భారీగా తరలివచ్చారు. మళ్లీ నీవే సీఎం కావాలి జగన్ అంటూ నినాదాలు చేశారు.



మేడివాడ వద్ద భారీ బైక్ ర్యాలీలో జైజగన్ పాట పాడుతూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

రోలుగుంట/రావికమతం/బుచ్చెయ్యపేట: వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రకు విశేష స్పందన లభించింది. రోలుగుంట మండలం యలంకాయలపాలెంలో బస్సు యాత్ర, బైక్ ర్యాలీ ప్రారంభమై రోలుగుంట చేరుకున్నాయి. రోలుగుంటలోని హనుమాన్ ఆలయంలో పూజలు చేసి, అనంతరం బందారు వీధిలో గల దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి మంత్రులు, నాయకులు నివాలులర్పించారు. ఇక్కడ నుంచి నిర్వహించిన ర్యాలీలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో నేను సైతం అంటూ బొడ్డెపల్లికి చెందిన ప్రభాకరరావు అనే దివ్యాంగుడు పాల్గొని అందర్నీ ఆకట్టుకున్నాడు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులకు జెడ్పీటీసీ పోతల లక్ష్మీ రణమ్మ, కొవ్వూరు సర్పంచ్ యర్రంశెట్టి కాంతమ్మ, నిండుగొండ సర్పంచ్ శెట్టి సంధ్య హారతులిచ్చారు. ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ టి.వి.రమణ, పార్టీ మండల అధ్యక్షుడు గొర్లె వెంకటరామన్, మండల కన్వీనర్ మద్దు అప్పలనాయుడు, నాయకుడు పోతల లక్ష్మీ శ్రీనివాస్ ఘనస్వాగతం పలికారు. రావికమతం మండలం కొత్తకోటలో జరిగిన యాత్రలో పాల్గొనేందుకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. దొండపూడి, టి.అర్జాపురం, మేడివాడ, మీదుగా రావికమతం వరకూ నిర్వహించిన బైక్‌ర్యాలీలో వేలాది మంది యువకులు పాల్గొన్నారు.



లోపూడిలోబైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న యువజననాయకుడు సూర్య



ర్యాలీలో పాల్గొన్న దివ్యాంగుడు



ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న కరణం ధర్మశ్రీ

20 గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు రావికమతంలో బస్సు యాత్రకు స్వాగతం పలికారు. పి.పొన్నవోలు గ్రామానికి చెందిన రాజేశ్వరి చిటికెల భజన కోలాటం బృందం మహిళలు లారీపై కోలాటమాడుతూ చేసిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.చీమలపాడు పంచాయతీకి చెందిన పలువురు గిరిజనులు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించి వడ్డాది బహిరంగ సభకు బయలుదేరి వెళ్లారు. రావికమతంలో వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు ముక్కా మహలక్ష్మినాయుడు, మాజీ అధ్యక్షుడు కంచిపాటి జగన్నాథరావు ఆధ్వర్యంలో కార్యకర్తలు,అభిమానులు వినాయక ఆలయంలో పూజలు చేసి బహిరంగసభకు బయలుదేరారు. మేడివాడ వద్ద భారీ బైక్ ర్యాలీలో జై జగన్ పాటను పాడుతూ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. బుచ్చెయ్యపేట మండలం వడ్డాదిలో జరిగిన బహిరంగ సభకు ప్రజలు భారీగా



సుబ్బారెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న డైరెక్టర్ సత్యనారాయణ



రావికమతంలో బైక్‌ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న యువకులు

తరలివచ్చారు. సుమారు 1,500 బైక్‌లతో యువకులు ర్యాలీలో పాల్గొన్నారు.యువజన సంఘ నాయకుడు కరణం సూర్య లోపూడిలో జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు.సోమేష్, శ్రీను,మధు,అప్పనదొర,దుర్గ,సతీష్‌పాల్గొన్నారు.వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డితో పాటు మంత్రులు, నాయకులను గజమాలతో సత్కరించారు. పలు గ్రామాల నుంచి భారీగావాహనాలు రావడంతో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. దీంతో కారు దిగిపోయి బుదిరెడ్లపాలెం నుంచి వడ్డాది వరకు ద్విచక్ర వాహనంపై ప్రయాణించారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి,విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ,డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్ధనరావు,వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చినబాబు, సుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ దొండా కన్నబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సీరా అర్జున, మాజీ వైస్ ఎంపీపీ దాడి సూరినాగేశ్వరరావు, కోఆపరేటివ్ అధ్యక్షుడు దొండా సన్యాసిరావు, జిల్లా కార్యదర్శి జోగా కొండబాబు, సర్పంచ్ కోరుకొండ కామలక్ష్మి సూరి అప్పారావు,ఎంపీటీసీలు లీలావతి రమణ,అప్పారావు పాల్గొన్నారు.



రోలుగుంటలో హారతిచ్చేందుకు వచ్చిన పలు గ్రామాల సర్పంచ్‌లు, జెడ్పీటీసీ పోతల లక్ష్మీరమణమ్మ,మహిళలు



వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పించి బహిరంగ సభకు బయలుదేరిన చీమలపాడు గిరిజనులు



సభవేదిక వద్ద జేజేలు పలుకుతున్న ప్రజలు

### బంగారుమెట్టలో ఇంటింటి కుళాయిలు ప్రారంభం



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: మండలంలోని బంగారుమెట్టలో జల్ జీవన్ మిషన్‌లో భాగంగా రూ.55 లక్షలతో ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయిలను ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మంగళవారం ప్రారంభించారు. సామాజిక బస్సు యాత్రకు వస్తున్న మంత్రుల చేతుల మీదుగా ఇంటింటి కుళాయిలను ప్రారంభించాలని భావించారు. సమయాభావం వల్ల మంత్రులు రాలేకపోవడంతో ప్రభుత్వ విప్ ధర్మశ్రీ కుళాయి ట్యాప్ విప్పి గ్రామస్తులకు తాగునీరు అందించారు. సర్పంచ్ మేరుగు కుమారి బాబూరావు, కోఆపరేటివ్ అధ్యక్షుడు సాయం రమేష్, నాయకులు గుప్త,యెనుముల వాసు,సాయం వెంకటేష్, జేఈ హరీష్,సెక్రటరీ సత్యనారాయణ,సతీష్ తదితర్లు పాల్గొన్నారు.

### 18 లోపు పంట నష్టాన్ని నమోదు చేయాలి

నాతవరం: తుపానుకు దెబ్బతిన్న పంటల నష్టాన్ని ఈనెల 18వ తేదీ లోపు నమోదు చేయాలని ఇన్‌చార్జి వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు. నాతవరం, శృంగవరం గ్రామాల్లో వరి పంట నష్టాన్ని నమోదు చేసే సిబ్బందికి మంగళవారం ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంట నష్టం వివరాలను వ్యవసాయ రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించనున్నట్టు చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన నష్టాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్టు తెలిపారు. పంట నష్టం నమోదుపై సోషల్ ఆడిట్ కూడా ఉంటుందన్నారు. రైతులసమక్షంలోనే పంట నష్టాన్ని నమోదు చేస్తే ఎలాంటి సమస్య ఉండదని చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలోనే అధిక విస్తీర్ణంలో నాతవరం మండలంలో వరిసాగుచేశారని తెలిపారు.

### పారిశుద్ధ్యం మెరుగుకు సహకరించాలి

కె.కోటపాడు: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రజలంతా సహకరించాలని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలో 32 పంచాయతీల్లో ప్రతి ఇంటికి రెండు డస్ట్‌బిన్ల చొప్పున మంజూరయ్యాయి. ఈ డస్ట్‌బిన్లను ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని మంగళవారం ఎంపీపీ జగన్‌మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి ఇస్తున్న రెండు డస్ట్‌బిన్‌లలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. ఎంపీడీవో ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో 32 పంచాయతీల్లో 11 వేల కుటుంబాలకు రెండు డస్ట్‌బిన్ల చొప్పున అందించేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బండారు కనక మల్లీశ్వరి, పైల కోటేశ్వరరావు, బండారు ముత్యాలనాయుడు, చీపురపల్లి అచ్చిబాబు, వర్రి రామునాయుడు, తర్రా శేషు, నెక్కల గోపి, పంచాయతీ కార్యదర్శి ఎన్.రామునాయుడు పాల్గొన్నారు.

### 21న రైతులకు డివిడెండ్ పంపిణీ

కె.కోటపాడు : స్థానిక పీఏసీఎస్‌లో వ్యవసాయ రుణాలు(సీకేసీ) పొందిన రైతులకు ఈ నెల 21న సీఎం జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా డివిడెండ్ నగదు పంపిణీ చేయనున్నట్టు డీసీసీబీ డైరెక్టర్ చల్లా సత్యనారాయణమూర్తి తెలిపారు. స్థానిక పీఏసీఎస్‌లో మంగళవారం ఆయన సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లాభాల్లో 6శాతం నగదును డివిడెండ్ రూపంలో రైతులకు ఇవ్వనున్నట్టు చెప్పారు. 1,568 మంది రైతులకు రూ.3,04,470 అందజేయనున్నట్టు తెలిపారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చేతుల మీదుగా నగదు అందజేయనున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ సీఈవో చిన ఈశ్వరరరావు, గోవింద, రాముునాయుడు, ఎ.కోడూరు ఎంపీటీసీ సభ్యుడు లెక్కల శంకరరావు పాల్గొన్నారు.

## అన్నదాతలకు సత్వరం నష్టపరిహారం అందజేయాలి

సర్వసభ్య సమావేశంలో సభ్యుల విజ్ఞప్తి



మాట్లాడుతున్న ఎంపీపీ రామధర్మజ

మాడుగుల: మిచాంగ్ తుపానుకు దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్టపరిహారం అందజేయాలని, ఈ మేరకు సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు కోరుకొండ చెల్లంనాయుడు, గొళ్లవిల్లి రాజేష్ కోరారు. ఎంపీపీ వేమవరపు రామధర్మజ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్యసమావేశంలో వారు మాట్లాడుతూ ధాన్యంకొనుగోలు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేశాలా తీర్మానం చేయాలన్నారు. దీనికి స్పందించిన ఏవో వాసుదేవరావు మాట్లాడుతూ మండలంలో సుమారు 2,300 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ఇప్పటికే ప్రాథమిక నివేదిక పంపించినట్టు చెప్పారు. మండలంలో ఎనిమిది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పి.వి.రత్నం మాట్లాడుతూ ఇంకా ఎక్కడైనా పంట నష్టం జరిగినట్టు మా దృష్టి వస్తే దానిని కూడా పరిగణలోకి తీసుకుని రైతులకు మేలు జరిగేటట్టు చూస్తామని చెప్పారు. స్థానిక 30 పడకల ఆస్పత్రి వైద్యాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ సుమారు రూ.5 కోట్లతో ఆధునిక వసతులతో చేపట్టిన ఆస్పత్రి భవనం నిర్మాణం దాదాపు పూర్తి కావస్తోందన్నారు. ముకుందపురం, పోతనపూడి, వీరవల్లి, గ్రామాలను కేజేపురం పీహెచ్‌సీ పరిధిలో చేర్చాలని పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి చెల్లంనాయుడు కోరారు. ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్‌ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్‌లు మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌కో ఏఈ రాంబాబుకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాసరావు ఎంపీడీవో మీణాకుమారి,ఐసీడీఎస్ పీవో శ్రీదేవి, మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తురాలికి సీఎం సహాయనిధి



చెక్కు అందజేస్తున్న భాస్కరనాయుడు

గొలుగొండ: కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మహిళకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థికసాయం చెక్కును ఏఎల్‌పురంలో ఏఎంసీ చైర్మన్ భాస్కరనాయుడు అందజేశారు. ఏఎల్‌పురానికి చెందిన ఎర్రంశెట్టి రాజు అనే మహిళ కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. స్థానిక నాయకులు ఈ విషయాన్నిఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ దృష్టికి తీసుకువెళ్లడంతో బాధితరాలికి సీఎం సహాయనిధి నుంచి రూ.50వేల ఆర్థికసాయం మంజూరు చేయించారు. ఆ చెక్కును భాస్కరనాయుడు, వైఎస్సార్‌సీపీ నేతలు అందజేశారు. మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు పెదపూడి శివ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన

నర్సీపట్నం/కె.కోటపాడు: దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు నిరవధిక సమ్మెకు దిగారు. సమ్మెలో భాగంగా మంగళవారం నర్సీపట్నం, కె.కోటపాడు ఐసీడీఎస్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు ఎ.రాజు, ఎం.అప్పలరాజు, సీఐటీయూసీ జిల్లా కోశాధికారి వి.వి.శ్రీనివాసరావు కోరారు. అంగన్‌వాడీయూనియర్ నాయకులు డోకల కుమారి, ఎం.లక్ష్మి, ఇందిర, ఈశ్వరమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

## సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి

- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు
- ఫ్లెక్సీలు, పార్టీ జెండాల ఆవిష్కరణ



కొరువాడ జగన్నాథపురంలో సంక్షేమ, అభివృద్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్

కె.కోటపాడు/గొలుగొండ/దేవరాపల్లి/మాడుగుల రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని, శతశాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తెలిపారు. పలు గ్రామాల్లో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు కలిగిన లబ్ధిని వివరించడంతో పాటు డిస్‌ప్లే బోర్డులు, పార్టీ జెండాలను నాయకులు ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల గురించి వివరించారు. కె.కోటపాడు మండలం కొరువాడ జగన్నాథపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ మాట్లాడుతూ సంక్షేమ లబ్ధి, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, ఎంపీటీసీ చీపురపల్లి అచ్చిబాబు, వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు యడ్ల దేముళ్లు, సచివాలయ కన్వీనర్ చీపురపల్లి గోవింద, జామి జగ్గారావు, జేసీఎస్ కన్వీనర్ ఏటుకూరి రాజేష్, గొర్రుపోటు వెంకటరావు పాల్గొన్నారు.



ఎల్లవరంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

- గొలుగొండ మండలం కొత్త ఎల్లవరంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల సచివాలయం కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు పాణీశాంతారామ్ పాల్గొన్నారు.
- దేవరాపల్లి మండలం ఎం.అలమండ సచివాలయంలో స్థానిక సర్పంచ్ దాడి జగన్ అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ కె.వి.రమణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉగ్రాకుల అప్పారావు, ఎంపీటీసీ పోతల వెంకటరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ బండారు ప్రసాదరావు, పాల సంఘం అధ్యక్షుడు పాలిపిరెడ్డి రమణ, ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ జి.సంతోషి నళిని, సెక్రటరీ శివప్రసాద్ పాల్గొన్నారు.



ఎం.అలమండలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్ దాడి జగన్, కర్రి సూరినాయుడు



వీరవల్లి అగ్రహారంలో ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న రాజారామ్

- మాడుగుల మండలం వీరవల్లి అగ్రహారంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ అభివృద్ధి పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావు, వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ వెలగాడ కామలక్ష్మి, ఈశ్వరావు, మాజీ సర్పంచ్ సయ్యపురెడ్డి నారాయణరావు, ఉప సర్పంచ్ గుణమ్మ, గోపాలరాజు, పంచాయతీ కార్యదర్శి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.